**222వ అధ్యాయం**

## ٢٢٢ ـ بَابُ فَضْلِ تَعْجِيلِ الْفِطْرِ وَمَا يُفْطَرُ عَلَيْهِ وَمَا يَقُولُهُ بَعْدَ الإِفْطَارِ

## ఇఫ్తార్ (ఉపవాస విరమణ)లో త్వరపడటం వల్ల లభించే పుణ్యం, ఇఫ్తార్ కోసం ఉపయోగించ వలసిన ఆహార పదార్థం, ఇఫ్తార్ తర్వాత పఠించవలసిన దుఆ

١٢٣٤ ـ عَنْ سَهْلِ بنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لا يَزالُ النَّاسُ بِخَيْرٍ مَا عَجَّلوا الفِطْرَ» متفقٌ عليه.

1234. హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాస విరమణ విషయం (ఇఫ్తార్)లో త్వరపడినంతకాలం ప్రజలు శ్రేయోమార్గంపై ఉంటారు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

ఇఫ్తార్ విషయంలో త్వరపడటమంటే సూర్యాస్తమయానికి ముందే ఉపవాసాన్ని విరమించుకోవటమని అర్థం ఎంతమాత్రం కాదు. సూర్యాస్తమయం అయిన తర్వాత ఇక ఉపవాసాన్ని విరమించుకోవటంలో అనవసరంగా ఆలస్యం చేయకూడదని భావం. ఆ విధంగా తొందరపడేవారు ఇహపరాల్లోనూ శ్రేయోసాఫల్యాలను పొందుతారు. ఉపవాసమంటే ఆకలి దాహాలతో శరీరాన్ని బాధపెట్టడం, కృశింపజేసుకోవటం కాదు. సాధారణంగా అతివాదులైన సూఫీలు ధర్మావలంబనలో ఇలాంటి అతివాద చేష్టలకు పాల్పడుతుంటారు. వాస్తవానికి ఇలాంటి అతివాద చేష్టల వల్ల శుభం ఒనగూడదు. శుభం అనేది క్రమశిక్షణ వల్ల, దేవుడు నిర్ణయించిన హద్దులకు లోబడి జీవితం గడపటం వల్లనే లభిస్తుంది. కనుక ముస్లింలు ఇఫ్తార్ విషయంలో త్వరపడినప్పుడే ఇహపరాల సాఫల్యాన్ని తమ స్వంతం చేసుకోగల్గుతారు.

١٢٣٥ ـ وَعَنْ أَبِي عَطِيَّةَ قَالَ: دَخَلْتُ أَنَا وَمَسْرُوقٌ على عائشةَ رَضِيَ اللهُ عَنْهَا، فَقَالَ لَهَا

1235. హజ్రత్ అబూ అతియ్యా (రజి) కథనం: ఓ రోజు నేను, మస్రూఖ్ (రజి)- ఇద్దరం కలిసి హజ్రత్ ఆయిషా

مَسْرُوقٌ: رَجُلانِ مِنْ أَصْحَابِ مُحَمَّدٍ ﷺ، كِلاهُمَا لا يَأْلُو عَنِ الخَيْرِ: أَحَدُهُمَا يُعَجِّلُ المَغْرِبَ وَالإِفْطَارَ، وَالآخَرُ يُؤَخِّرُ المَغْرِبَ وَالإِفْطَارَ؟ فَقَالَتْ: مَنْ يُعَجِّلُ المَغْرِبَ وَالإِفْطَارَ؟ قَالَ: عَبْدُ اللهِ - يعني ابنَ مَسْعودٍ - فَقَالَتْ: هكَذَا كَانَ رَسُولُ اللهِ ﷺ يَصْنَعُ. رواه مسلم. قوله: «لا يَأْلُو» أَيْ لا يُقَصِّرُ في الخَيْرِ.

(రజి.అన్హా) దగ్గరికి వెళ్ళాం. అప్పుడు మస్రూఖ్ (రజి) ఆయిషా (రజి. అన్హా)తో మాట్లాడుతూ, "దైవప్రవక్త (సల్లం) సహచరుల్లో ఇద్దరు వ్యక్తు లున్నారు. వారిద్దరూ మంచి పనుల్లో ఏమాత్రం అశ్రద్ధ వహించరు. వారిలో ఒకడు మగ్రిబ్ నమాజు మరియు ఇఫ్తార్ విషయంలో త్వరపడతాడు. వేరొకడు మగ్రిబ్ మరియు ఇఫ్తార్ ఆలస్యంగా చేస్తాడు. (మరి వీరిద్దరిలో ఎవరి విధానం దైవప్రవక్త విధానానికి అనుగుణంగా ఉంది?)" అని అడిగారు. దానికి ఆమె, "మగ్రిబ్ మరియు ఇఫ్తార్ విషయంలో తొందర పడే వ్యక్తి ఎవరు?" అని ప్రశ్నించారు. "అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ " అని మస్రూఖ్ (రజి) తెలుపగా, దానికామె "(ఆయన విధానమే సరయినది) దైవప్రవక్త (సల్లం) అలాగే చేసేవారు" అని చెప్పారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)*

١٢٣٦ - وَعَنْ أَبي هُرَيرَةَ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «قالَ اللهُ عَزَّ وَجَلَّ: أَحَبُّ عِبَادِي إِلَيَّ أَعْجَلُهُمْ فِطْراً» رواه الترمذي وقالَ: حَديثٌ حَسَنٌ.

1236. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా సెల విచ్చాడని దైవప్రవక్త (సల్లం) తెలియ జేశారు: నా దాసుల్లో త్వరగా ఇఫ్తార్ చేసేవారు నాకు అత్యంత ప్రియత ములు. (తిర్మిజీ- హసన్)

*(సుననె తిర్మిజీలోని ఉపవాస ప్రకరణం)*

۱۲۳۷ - وَعَنْ عُمَرَ بنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قالَ: قالَ رَسُولُ اللهِ ﷺ: «إذا أَقْبَلَ اللَّيْلُ مِنْ هَهُنَا وَأَدْبَرَ النَّهارُ مِنْ هَهُنَا، وَغَرَبَتِ الشَّمْسُ، فَقَدْ أَفْطَرَ الصَّائِمُ» متفقٌ عليه.

1237. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఇటు (తూరుపు దిక్కు) నుంచి రేజీకటి కమ్ముకోవటం ప్రారంభించి, పగటి వెలుగు, అటు పశ్చిమ దిక్కుకు) వెడలి పోయి సూర్యుడు అస్తమిస్తే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకున్నట్లే; (బుఖారీ, ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సూర్యుడు పశ్చిమ దిక్కున అస్తమించగానే ఉపవాస సమయం ముగిసిపోతుంది. కనుక సూర్యాస్తమయం తర్వాత ఉపవాసి ఏమీ తినకపోయినా త్రాగకపోయినా అతని ఉపవాసం మాత్రం ముగిసిపోయినట్లుగానే పరిగణించబడుతుంది. ఈ హదీసు ఉపవాస వ్యవధిని నిర్ణయిస్తోంది. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాస సమయం ఉంటుంది. అంతకన్నా ఎక్కువ సమయం ఉపవాసం పాటించటం వృథా ప్రయాస మాత్రమే. దానివల్ల దేవుడు ప్రసన్నుడు కాడు, అప్రసన్నుడౌతాడు.

۱۲۳۸ - وَعَنْ أَبي إبراهيمَ عبدِ اللهِ بنِ أَبي أَوْفى رَضِيَ اللهُ عَنْهُمَا قالَ: سِرْنَا مَعَ رسولِ اللهِ ﷺ وَهُوَ صَائِمٌ، فَلَمَّا غَرَبَتِ الشَّمْسُ، قالَ لِبَعْضِ القَوْمِ: «يَا فُلانُ! انْزِلْ فَاجْدَحْ لَنَا»، فَقَالَ: يَا رَسُولَ اللهِ! لَوْ أَمْسَيْتَ؟ قالَ: «انْزِلْ

1238. హజ్రత్ అబూ ఇబ్రాహీమ్ అబ్దుల్లాహ్ బిన్ అబూ ఔఫా (రజి) కథనం: మేమొకసారి దైవప్రవక్త (సల్లం) వెంట ప్రయాణంలో ఉన్నాం. ఆ రోజు ఆయన ఉపవాసంలో ఉన్నారు. సాయంత్రం సూర్యాస్తమయం కాగానే ఆయన తోటి ప్రయాణీకుల్లోని ఒకతన్ని సంబోధిస్తూ, "దిగు, దిగి నా కోసం సత్తుపిండి కరగబెట్టు" అన్నారు. ఆ మాట విని అతను, "ఇంకాసేపు ఆగితే బాగుంటుంది"

فَاجْدَحْ لَنَا» قال: إنَّ عَلَيْكَ نَهاراً، قال: «انْزِلْ فَاجْدَحْ لَنَا» قَالَ: فَنَزَلَ فَجَدَحَ لَهُمْ فَشَرِبَ رَسُولُ اللهِ ﷺ، ثُمَّ قالَ: «إذا رَأَيْتُمُ اللَّيْلَ قَدْ أَقْبَلَ مِنْ هٰهُنَا، فَقَدْ أَفْطَرَ الصَّائِمُ» وَأَشَارَ بِيَدِهِ قِبَلَ المَشْرِقِ. متفقٌ عليهِ.
قوله: «اجْدَحْ» بجيم ثُمَّ دالٍ ثُمَّ حَاءٍ مهملتين؛ أي: اخْلِطِ السَّوِيقَ بِالمَاءِ.

అన్నాడు, "దిగు, దిగి నా కోసం సత్తు పిండి కరగబెట్టు" అని దైవప్రవక్త (సల్లం) మళ్ళీ ఆదేశించారు. కాని అతను "సూర్యరశ్మి ఇంకా మిగిలి ఉంది, కాసేపు ఆగండి" అన్నాడు మళ్ళీ. కాని దైవప్రవక్త (సల్లం) (మాత్రం అతని మాటలేవీ పట్టించుకోకుండా), "దిగు, దిగి నా కోసం సత్తుపిండి కరగ బెట్టు" అని అన్నారు.

హదీసు ఉల్లేఖకులయిన అబ్దుల్లాహ్ (రజి) ఇలా అంటున్నారు: అప్పుడు ఆ వ్యక్తి వాహనం దిగి దైవప్రవక్త (సల్లం)కు సత్తు కరగబెట్టి ఇచ్చాడు. ఆయన దాన్ని సేవించి తన చేతిని తూర్పు వైపు సూచిస్తూ మీరు ఇటు నుంచి రేజీకటి కమ్ముకున్నట్లు చూడ గానే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకున్నాడని భావించండి" అని ఉపదేశించారు.

(బుఖారీ- ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ఉపవాస ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)*

١٢٣٩ - وَعَنْ سَلْمَانَ بنِ عَامِرٍ الضَّبِّيِّ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قال: «إذا أَفْطَرَ أَحَدُكُمْ، فَلْيُفْطِرْ عَلَى تَمْرٍ، فَإِنْ لَمْ يَجِدْ، فَلْيُفْطِرْ عَلَى مَاءٍ فَإِنَّهُ طَهُورٌ». رَوَاهُ أَبو دَاوُدَ، والترمذي وقالَ: حديثٌ حَسَنٌ صَحِيحٌ.

1239. హజ్రత్ సల్మాన్ బిన్ ఆమిర్ జబ్బీ సహాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా ఉపవాసం విరమించదలచుకున్న ప్పుడు (ఇఫ్తార్ చేయదలచుకున్న

ప్పుడు) ఖర్జూరపండుతో ఉపవాసం విరమించాలి. అది లభించకపోతే నీళ్ళతో విరమించాలి. ఎందుకంటే నీరు చాలా పరిశుద్ధమైన పదార్థం.

(అబూదావూద్, తిర్మిజీ- హసన్, సహీహ్)

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)

١٢٤٠ ـ وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُولُ اللهِ ﷺ يُفْطِرُ قَبْلَ أَنْ يُصَلِّيَ عَلى رُطَبَاتٍ، فَإِنْ لَمْ تَكُنْ رُطَبَاتٌ فَتُمَيْرَاتٌ؛ فَإِنْ لَمْ تَكُنْ تُمَيْرَاتٌ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ. رَوَاهُ أَبُو داودَ، والترمذي وقال: حديثٌ حَسَنٌ.

1240. హజ్రత్ అనస్(రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నమాజుకు ముందు కొన్ని ఖర్జూర పండ్లతో ఉపవాసం విరమించేవారు. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించకపోతే ఎండు ఖర్జూరాలతో నయినా విరమించేవారు. అవీ లభించని పక్షంలో కొన్ని గుటకల నీళ్ళతో ఉపవాసాన్ని విరమించేవారు.

(అబూదావూద్, తిర్మిజీ- తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు)

(సుననె అబూదావూద్‌లోని ఉపవాసాల ప్రకరణం - సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)